

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 13 జనవరి 2026 పేజీలు 8


# ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

**గణతంత్ర దినోత్సవ వేడుకలను అన్ని ఏర్పాట్లు చేయాలి**
**ఉత్తమ ఉద్యోగుల అవార్డుల జాబితాను ఈనెల 20 లోగా పంపించాలి**
**జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఇర్యాదులను స్వీకరించారు.గతవారం ప్రజావాణి ఫిర్యాదుల సమీక్ష సందర్భంగా జిల్లాలో మొత్తం 4600 ఫిర్యాదులు పెండింగ్ లో ఉండగా, ఈ వారంలో ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు పరిష్కరించి జిల్లా అధికారులు ఈ సంఖ్యను 1699 కి తగ్గించారని, వీటి సంఖ్య వచ్చే వారం నాటికి 500 కు రావాలని, ఇకపై ప్రతివారం స్వీకరించే ఫిర్యాదులలో 60 రోజులకు మించిన ఫిర్యాదులు 100 కన్నా ఎక్కువ పెండింగ్ లో ఉండ రాద న్నారు. జిల్లా అధికారులు మండల, గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదులు పెండింగ్లో లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సంవత్సరంనిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈనెల 18లోగా ముఖ్యఅతిథి సందేశానికి శాఖలు నివేదికలను పంపించాలని, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, వివిధ శాఖల అభివృద్ధి తెలిపే విధంగా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులకు జాబితాను ఈనెల 20 లోగా పంపించాలని, జిల్లా స్థాయి కార్యక్రమం ప్రారంభానికి ముందే మండల, గ్రామస్థాయిలో కార్యక్రమాన్ని ముగించుకొని జిల్లా స్థాయి కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అద్దె భవనాలలో ఉండే ప్రభుత్వ శాఖలన్ని ప్రభుత్వ భవనాల్లోకి మారాలని, (మిగతా వార్త 2వ పేజీలో)

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి




**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సోమవారం అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపైఅభ్యంతరాలు,ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం తర్వాత ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్‌లను (మిగతా వార్త 2వ పేజీలో)

# ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం



**నల్గొండ జిల్లా బ్యూరో , మేజర్ న్యూస్:** ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంతి వర్యులు రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎస్.సి, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్, వికలాంగుల కాపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్ , డైరెక్టర్ శైలజ వర్చువల్ గా, ప్రారంభించడం జరిగింది. నల్లగొండ జిల్లాలో జిల్లా కలెక్టర్ బడుగు చంద్ర శేఖర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వయో వయోవృద్ధులు ఒంటరి తనంతో బాధపడుతున్నారని, మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాంటి వారికి కాలక్షేపం కొరకు డే కేర్ సెంటర్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, నల్లగొండ పట్టణంలో నడిబొడ్డున గల అటువంటి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నందు ఇక్కడ వినోదము కాలక్షేపము ఆటలు, వైద్య సలహా సూచనలు ఇవ్వడం ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. జిల్లా సంక్షేమఅధికారిని కెవి కృష్ణవేణి మాటాడుతూ డే కేర్ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నడుస్తుందని, సీనియర్ (మిగతా వార్త 2వ పేజీలో)

# వ్యవసాయ యాంత్రీకరణతో రైతులకు ఆదాయం



**రాయితీపై ఆధునిక వ్యవసాయ యంత్రాల పంపిణీ**
**రైతుల ఆదాయం పెంపే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం**
**ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య,**
**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**ఆలేరు,మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో సోమవారం వ్యవసాయ యాంత్రీకరణ రాయితీ యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కార్య క్రమాన్ని ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా,రాయితీపై ఆధునిక వ్యవసాయ యంత్రాలను లబ్ధిదారులైన రైతులకు పంపిణీ చేశారు.ఈ యంత్రాల ద్వారా రైతులకు వ్యవసాయ పనుల్లో శ్రమ తగ్గి,సమయం ఆదా అవడంతో పాటు,ఖర్చులు కూడా తగ్గుతాయని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ రైతుల ఆదాయం పెంపొందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించేందుకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తూ,యాంత్రీకరణకు పెద్దపీట వేస్తోందని తెలిపారు.ఆధునిక యంత్రాల వినియోగంతో దిగుబడులు పెరిగి,రైతుల జీవన ప్రమాణం మెరుగుపడుతుందని అన్నారు.రైతులు ప్రభుత్వ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,వ్యవసాయ రంగమే దేశానికి వెన్నెముక అని పేర్కొన్నారు.రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయ పథకాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నాయని అన్నారు.కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నాయని చెప్పారు.కార్యక్రమంలో జిల్లావ్యవసాయఅధికారి వెంకటరమణారెడ్డి,రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ శాస్త్రవేత్త శ్రీలత,యాదగిరిగుట్ట ఏడీఏ శాంతి నిర్మల,ఆలేరు ఏడీఏ శ్రీనివాస్ గౌడ్,ఆలేరు నియోజకవర్గ పరిధిలోని 8 మండలాల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమం అనంతరం నాయకులు రైతులతో ముచ్చటించి,వారి సమస్యలను అడిగి తెలుసుకుని,భవిష్యత్తులో మరింత మెరుగైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. రైతులు కూడా ప్రభుత్వ రాయితీ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ,ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.

# బొల్లం మల్లయ్య మాయ మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

**గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది**

**రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో గెలుస్తాం.**

**కోదాడ, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యేగా ఐదేళ్ల పాలనలో అవినీతికి పాల్పడి అడ్రస్ లేకుండా ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాటలను కోదాడప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, గ్రీన్ ట్రిపునల్ ఇచ్చిన నోటీసులు అందు కున్న బాధితుల ను కలిసి మొసలి కన్నీరు కారుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు విమర్శించారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినవిలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాతలైన మంత్రి ఉత్తం, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లపై మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు.గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి నిరంతరం బాధితులకు అండ గా ఉంటున్నారని అటువంటి వారిపై మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నందున బాధితులను ఎమ్మెల్యే కలవటం రెండు రోజులు ఆలస్యమైనందున దానికి ప్రతిపక్ష నాయ కుడు మాయ మాటలు తో ప్రజల వద్దకు వెళ్లడం విడ్డూరం అని అన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా 375 మంది బాధితుల పక్షాన కోర్టులో పోరా టం చేస్తామని తెలిపారు. మల్లయ్య ను ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని,ఆయన పాలనలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి చొరవతో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధిపనులు జరుగుతున్నాయని, 100పడకల ఆసు పత్రి, విశ్వవిద్యాలయాలు, రైతులకులిఫ్టులువంటి అభివృద్ధిపనులతో రాష్ట్రంలోనే కోదాడ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్ని కల్లో అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగా రావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, యడవల్లి బాల్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, కాంపాటి శ్రీను, పాలూరి సత్యనారాయణ, అంబడికర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరానగర్‌లో ముగ్గుల పోటీలు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ అరుంధతి యూత్ కమిటీ హాల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యం లో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మహిళలు వేసిన ముగ్గులు అన్నిటిని పరిశీలించి ప్రకృతి ప్రతిబింబించే విధంగా చూడచక్కగా ముగ్గులు వేశారని అభినందించడం జరిగింది ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన పంటను ఇంటికి దాన్యం తీసుకొని వచ్చి సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటిముందట వేసిన ముగ్గులలో నవధా న్యాలు పండ్లు వేసి గొబ్బెమ్మలు పెట్టి పూజలు నిర్వహించడం మన ఆనవా యితీగా మన పెద్దలు మనకు అందించిన సంస్కృతులు సాంప్రదాయాలు పద్ధతు లను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ముఖ్యంగా తెలం గాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏకార్యక్రమం నిర్వహించిన మొట్టమొదటిగా మహిళలతోనే మహిళలకు లబ్ధి చెందే విధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహిస్తుందని అనేక సంక్షేమ కార్యక్రమాలు మహిళల కోసం ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు అందరినీ అభినందించారు ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పోతంశెట్టి వెంకట ేశ్వర్లు బట్టు రామచంద్రయ్య కూర వెంకటేష్ పిట్టల బాలరాజ్ రవీందర్ వార్డు నాయకులు బర్రె ప్రభాకర్ గోపే బాబు నరేందర్ తోట మహేందర్ బుచ్చల అనిల్ సంపత్ దండు నరేష్ భూషపాక రవికుమార్ బర్రె క్రాంతి బాబు గోపే రాజు పోచయ్య మాటూరి బిక్షపతి మహిళలు తదితరులు పాల్గొన్నారు ముగ్గుల పోటీలో మొత్తం 67 మంది పాల్గొనగా ప్రథమ బహుమతి వద్దిగళ్ల చిట్టి ప్రసాద్ ద్వితీయ బహుమతి గోలి స్వాతి తృతీయ బహుమతి జల్గం సౌమ్య అందజేయడం జరిగింది.



## ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధి లోని వర్కట్ పల్లి గ్రామం లో సోమవారం దివిస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 5,36,500 రూపాయల వ్యయంతో ఆర్వో వాటర్ ప్లాట్ ను ఏ ర్పాటు చేశారు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిపాల్గొని ఆర్వో ప్లాంట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివిస్ సంస్థ వర్కట్ పల్లి గ్రామ అభివృద్ధి లో కీలకపాత్ర పోషిస్తున్నందుకు దివిస్ వారిని అభినందించారు అంతేకాకుండా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్ని గ్రామా లలో వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేసినందుకు దివిస్ వారికి దన్యవాదాలు తెలి పారు ఈ ఆర్వో వాటర్ ప్లాంట్ ను గ్రామ ప్రజలు సద్విని యోగం చేసుకో వాలని అన్నారు ప్రజలు స్వచ్ఛమైన తాగునీరు ను తీసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, సర్పంచ్ సోలుపురం రమణమ్మ జనార్ధన్ రెడ్డీ, ఉప సర్పంచ్ మీసాల నరేష్, వారుఅబశ్రీశ్రీ సభ్యులు మాజీ సర్పంచ్ మీసాల శేఖర్ పంచాయతి కార్యదర్శి కవిత దివిస్ సంస్థ ప్రతినిధులు గోపి, వంశి కృష్ణ అర్.ఓ టెక్నిషిన్ నయిమ్, కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## తిరుమలగిరి బస్టాండ్‌కు బస్సుల రాకపోకలు



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌కు మళ్లీ బస్సుల రాకపోకలు ప్రారంభమయ్యాయి. ప్రజల విజ్ఞప్తి మేరకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆర్టీసీ అధికారులతో చర్చించి అన్ని డిపోల బస్సులు బస్టాండ్‌లోకి వెళ్లి రావాలని సూచించారు. సోమవారం స్వయంగా ఆర్టీసీ బస్సు ఎక్కి బస్టాండ్‌లోకి వెళ్లి తిరిగి ప్రధాన కూడలి ఎక్స్ రోడ్డు వరకు ప్రయాణించి బస్సుల మార్గాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం నిర్మించిన బస్టాండ్‌ను ప్రజలు పూర్తిగా వినియో గించుకోవాలని పిలుపునిచ్చారు. బస్టాండ్ వినియోగంలోకి రావడంతో ప్రయాణి కులకు సౌకర్యం కలగనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు వై నరేష్, జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్ రెడ్డి, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, మూల అశోక్ రెడ్డి,లక్ష్మయ్య, జమ్మిలాల్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

30 ప్రభుత్వ శాఖలు అద్దె భవనాలలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇందుకుగాను శాఖలలో ఖాళీ ఉన్నా చోట అద్దె భవనాలల్లో ఉన్న కార్యాలయా లను సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా రైతులను చైతన్యం చేయాలని, రైతులందరికీ భూసార ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని, పంటల మార్పిడి విధానం పై అవగాహన కల్పించాలని, వ్యవసాయ యాంత్ర పరికారణాలను రైతులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, ధాన్యం సేకరణ పూర్తయినందున రైతులకు చెల్లింపు లను పెండింగ్లో లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్,నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, దేవర కొండ ,చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అదనపు ఎస్పీ రమేష్, తదితరులు హాజర య్యారు. కాగా ఈ సోమవారం 89 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, మున్సిపల్ కమీషనర్ లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

సిటిజన్స్ కొరకు డే కేర్ సెంటర్ నందు టీవీ, ఇండోర్ గేమ్స్, లైబ్రేరీ, విశ్రాంతి తీసుకొనుటకు సౌకర్యాలు కల్పించామని, స్నాక్స్, పండ్లు అందించబడినని, వయో వృద్దులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని, ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ అరుణ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ వారిచే నిర్వహణ చేయబడుతుందని తెలిపారు. స్వచ్ఛంద సంస్థ, జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నడపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ కలర్ సొసైటీ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి , గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున్ గారు సుదర్శన్ రెడ్డి సిడిపిఓ, నిర్మల చంద్రకళ ఆశ్రమంజు కతీజా , ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి నవీన్ సద్దాం పాల్గొన్నారు.

## మున్సిపల్ ఓటర్ల తుది జాబితా విడుదల



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** రానున్న మున్సిపాలిటీ ఎలక్షన్ సందర్భంగా తిరు మలగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలు 2026కు సంబం ధించి వార్డుల వారీగా ఓటర్ల తుది జాబితాను మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు తిరుమలగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సామాజిక తెలంగాణ మహాసభ కన్వీనర్ శ్రీ కొత్తగట్టు మల్లన్న స్వామి వివేకానంద వారి బోధనలు భారతదేశ సంస్కృతి విభిన్న హిత బోధలు స్మరించారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో స్వామి వివేకానంద విగ్రహనికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజ్ నరేష్,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, మూల అశోక్ రెడ్డి , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంబాబు , లయన్స్ క్లబ్ అధ్యక్షులు డా.మురళీధర్, రామ చంద్రయ్య,ఇమ్మడి వెంకటేశ్వర్లు, సోమన్న , ఎండి కాసిం, పులిమామిడి బిక్షం, గాదరబోయిన వీరేష్, పేరాల వీరేష్, దండుగుల యాదగిరి, గిలకత్తుల శ్రీనివాస్ గౌడ్, వంగరి బ్రహ్మం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తుది ఫోటో ఓటర్ల జాబితా విడుదల

## మిర్యాలగూడ పట్టణంలో 93,020 మొత్తం ఓటర్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ మున్సిపాలిటీ ముసాయిదా వార్డుల వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అధికారులు సోమవారంరాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ మున్సిపాలిటీ చెందిన 48 వార్డుల ఫోటో ఓటర్ జాబితాను మున్సిపల్ కార్యాలయంలో పబ్లిష్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యం కోసం మున్సిపల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయంలో 1 వార్డు నుంచి 48 వార్డుల ఫోటో ఓటర్ జాబితాలను అందుబాటులో ఉంచినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, టిపిఓ అంజయ్య, ఆర్ ఐ లు, సాంబయ్య, మనోజ్ కుమార్, ప్రసాద్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ప్రచురించిన ఫోటో ఓటర్ జాబితా వార్డుల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి.పట్టణంలో 48 వార్డులకు 93,020 ఓటర్లు ఉన్నట్లు మున్సిపల్ అధికారులు ముసాయిదా తుది ఫోటో ఓటర్ జాబితాలో ప్రకటించారు. 45,128 మంది పురుషులు, 47,878 మంది మహిళలు,14 మంది ఇతరులు ఉన్నట్లు ప్రకటనలు పేర్కొన్నారు. వార్డుల వారీగా ఓటర్లు ఈ కింద విధంగా ఉన్నాయి. వార్డ్ (1)లో 916 పురుషులు, 979 మహిళలు మొత్తం 1895, వార్డు (2) లో 960 పురుషులు 970 మహిళలు 1930 మొత్తం ఓటర్లు, వార్డు (3) లో ఒకవై 83 పురుషులు 118 మహిళలు ఇతరులు 1 మొత్తం 2,272, వార్డు ( 4) 940 పురుషులు 1006 మహిళలు, మొత్తం 1946, వార్డు (5) 958 పురుషులు, 1001 మహిళలు, మొత్తం 1959, వార్డు (6)1289 పురుషులు, 1367 మహిళలు, మొత్తం 2656, వార్డు (7) 989 పురుషులు,1013 మహిళలు, మొత్తం 2002, వార్డ్ (8) 995 పురుషులు, 994 మహిళలు, మొత్తం 1989, వార్డు ( 9) 1050 పురుషులు, 1064 మహిళలు 7 ఇతరులు, మొత్తం 2121, వార్డ్ (10) 1050 పురుషులు 1091 మహిళలు మొత్తం 2151, వార్డ్ (11) 913 పురుషులు 942 మహిళలు మొత్తం 1855, వార్డు (12) 931 పురుషులు, 952 మహిళలు మొత్తం 1883, వార్డు (13) 877 పురుషులు, 931 మహిళలు మొత్తం 1808 వార్డు (14) 807 పురుషులు 874 మహిళలు, ఇతరులు 1 మొత్తం 1682, వార్డు (15) 915 పురుషులు 994 మహిళలు ఇతరులు 1 మొత్తం 1910, వార్డు (16)896 పురుషులు 985 మహిళలు మొత్తం 1881 వార్డు ( 17) 920 పురుషులు, 970 మహిళలు మొత్తం 1890 వార్డు (18) 1089 పురుషులు 1152 మహిళలు మొత్తం 2241, వార్డు (19) 1030 పురుషులు 1067 మహిళలు, ఇతరులు 1 మొత్తం 2098, వార్డు ( 20) 1169 పురుషులు, 1152 మహిళలు మొత్తం 2321, వార్డు (21) 1065 పురుషులు, 1113 మహిళలు మొత్తం 2178, వార్డు (22) 877 పురుషులు 960 మహిళలు మొత్తం 1837, వార్డు ( 23) 885 పురుషులు, 947 మహిళలు మొత్తం 1832, వార్డు ( 24) 862 పురుషులు 853 మహిళలు మొత్తం 1715, వార్డు ( 25) 1091 పురుషులు 1101 మహిళలు మొత్తం 2192, వార్డు (26) 866 పురుషులు 932 మహిళలు ఇతరులు 1 మొత్తం 1799, వార్డు (27) 954 పురుషులు, 929 మహిళలు మొత్తం 1883, వార్డు ( 28) 1022 పురుషులు 1108 మహిళలు మొత్తం 2130, వార్డు (29) 998 పురుషులు 1070 మహిళలు మొత్తం 2068, వార్డు (30) 909 పురుషులు 946 మహిళలు మొత్తం 1855, వార్డు ( 31) 1098 పురుషులు 1082 మహిళలు మొత్తం 2180, వార్డు ( 32) 885 పురుషులు 884 మహిళలు మొత్తం 1769, వార్డ్ ( 33) 800 పురుషులు 867 మహిళలు మొత్తం 1667, వార్డ్ ( 34) 770 పురుషులు 913 మహిళలు మొత్తం 1683, వార్డు (35) 841 పురుషులు 988 మహిళలు 1829, వార్డు (36)923 పురుషులు 1072 మహిళలు ఇతరులు 1 మొత్తం 1996 వార్డు ( 37) 696 పురుషులు 792 మహిళలు ఇతరులు 1 మొత్తం 1489, వార్డు (38) 819 పురుషులు 1029 మహిళలు మొత్తం1848, వార్డు (39) 938 పురుషులు 939 మహిళలు మొత్తం 1877, వార్డ్ (40) 880 పురుషులు 974 మహిళలు మొత్తం 1854, వార్డు (41) 859 పురుషులు 955 మహిళలు మొత్తం 1814, వార్డు (42) 839 పురుషులు 847 మహిళలు మొత్తం 1686, వార్డు ( 43) 1045 పురుషులు, 1124 మహిళలు, మొత్తం 2169, వార్డు (44) 756 పురుషులు, 878 మహిళలు మొత్తం 1634, వార్డు ( 45) 959 పురుషులు, 1060 మహిళలు మొత్తం 2019, వార్డు (46) 831 పురుషులు 909 మహిళలు మొత్తం 1740, వార్డు (47) 880 పురుషులు, 841 మహిళలు మొత్తం 1721, వార్డు (48) 993 పురుషులు 1073 మహిళలు మొత్తం 2066 ఓటర్లు ఉన్నట్లు తుది ముసాయిదా జాబితాలో అధికారులు పేర్కొన్నారు.

## జిల్లాలో కందుల కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలి



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** జిల్లాలో కందుల కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని స్థానిక సంస్థల రెవిన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు డిఎం మార్క్‌ఫెడ్‌తో కలిసి సోమవారం ఛాంబర్ డిఎల్‌పిసి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్ధేశించిన మద్దతు ధరకు రైతుల నుంచి కందుల కొనుగోలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహణ, తూకం, నాణ్యత పరిశీలనలో పారదర్శకత పాటించాలని తెలిపారు.ఫిబ్రవరి 1 నుండి ప్రారంభించాలని అదనపు కలెక్టర్ సూచనలు చేశారు. జిల్లాలో దాదాపుగా 4400 ఎకరాలు కందులు సాగు అయినవి. దీనికిగాను 25 వేల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేయడం జరిగింది. కొనుగోలు ప్రక్రియ మొత్తం సొసైటీల ద్వారా జరగాలని ఆదేశించారు. ఒక క్వింటాలు కందులు 8000 రూపాయలు ఎంఎస్పీగా నిర్ధారించడం జరిగింది. తేమ12 శాతం కంటే కూడా తక్కువ ఉండే విధంగా రైతులు జాగ్రత్త వహించి సెంటర్లకి తీసుకురావాల్సిందిగా సూచించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి,మార్క్‌ఫెడ్ జ్యోతి, డీసీఓ మురళి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో సోమవారము భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ 5 వ వార్డుకు చేందిన బాత్క శంకర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ ,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొట్టం కరుణాకర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గునీగంటి వెంకటేష్,తాటి నరసింహ,కుక్క కుమార్ ,మోటె రాజు,భోగ నరసింహ ,కడవేరు హనుమంతు,వంగూరి పాండు,కీర్తి సంజీవ,గోరుకంటి రాజు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి



తుర్కపల్లి , మేజర్ న్యూస్ః గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ జానయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలపరిషత్ కార్యాల యంలో నూతనంగా గెలిచిన సర్పంచుల సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల సహకారం, సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషిచేసి, మండలాన్ని జిల్లాలో అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్క రించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్, పీహెచ్సీడాక్టర్ రుచిరా రెడ్డి ,ఏఈలు చక్రధర్,మనోహర్ బాబు, బిక్కు నాయక్, అనంతరెడ్డి ,బిక్షపతి ,నరేష్ , ఏపిఎం రమణ ,ఏపీఓ నారాయణ, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్, సర్పంచులు గుగులోతు కవిత ,గుగులోతు మోతిరాం, కోమటిరెడ్డి సంతోష, భూక్య రాజారాం, జేరిపోతుల కర్ణాకర్, ధనావత్ రజిని, ధనావత్ రమేష్ ,బొత్త రాములు, పుట్ట సాయిలు ,ధూప్ సింగ్ నాయక్,వాంకుడోత్ సుధాకర్, మన్నెపు రజిత, రాగుల లక్ష్మి, భూక్య సంతోష్, చాడ భాస్కర్ రెడ్డి, శివరాత్రి లావణ్య, శీతరాజు , సోన్నాయిల రఘు, బానోతు బులి, ధరావత్ రాజశేఖర్, పాంగల పవనిత ,బనావత్ విజయ, బానోతు సతీష్ కుమార్ ,గుగులోతు బద్దు నాయక్, పదమటి సంతోష్, ధోనికేన రేణుక, సోమల వెంకటేష్, దొమ్మాట అనురాధ, తునికి లక్ష్మి, కర్రే మాధవి ,గుండ సైదులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొలనుపాక బ్రిడ్జి పనుల పరిశీలన



**ఆలేరు,మేజర్ న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామ సమీపంలో నిర్మాణం అవుతున్న కొత్త బ్రిడ్జి సోమవారం రోజున ప్రభుత్వ అధినేతలు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మరియు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని అధికారులు వివరించగా,ఎమ్మెల్యేలు పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ప్రత్యేకంగా సూచించారు.బ్రిడ్జి పూర్తయితే,పరిసర గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి,కొలనుపాక సోమేశ్వర ఆలయం మరియు ఇతర పుణ్యక్షేత్రాలకు చేరుకోవడం సులభతరం అవుతుంది,రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను సులభంగా తరలించగలుగుతారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ బ్రిడ్జి ఈ ప్రాంత అభివృద్ధికి కీలకమైన ప్రాజెక్ట్ అని గుర్తు చేసి,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రాంత ప్రజలకు మౌలిక సౌకర్యాలు,రవాణా సౌకర్యాలు,వ్యవసాయ మార్గాలు మెరుగుపడడం ప్రధానంగా లక్ష్యంగా పెట్టబడింది.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు




**చింతపల్లి, మేజర్ న్యూస్ః** స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం జనవరి 12 సందర్భంగా మాల్ వెంకటేశ్వర్ నగర్ లో భాజపా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రచారక్ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులని గ్రామ సర్పంచిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విశ్వహిందూ పరిషత్ నాయకులు హిందువుల ఐక్యత గురించి రాబోయే రోజులలో జరిగినటువంటి కార్యక్రమాల గురించి వక్తలు పలువురు సూచించారు. సర్పంచ్ కాశగోని.వెంకటయ్య, భాజపా నాయకులు, కనీగిరి .గోవర్ధన్ , లక్ష్మణ్ సాగర్ ,విశ్వహిందూ పరిషత్ నాయకులు రాజేష్ సాగర్ ,, తమ్ముడగోని. శంకర్ వినీత్ ,బాలరాజ్ , క్రాంతి , వార్డు నెంబర్లు, దేవేందర్ దాసు స్వామి ,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నాం

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్.సి.,ఎస్.టి.,బి.సి రెసిడెన్షియల్ పాఠశాలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ జిల్లాలో భువనగిరి, ఆలేరు లో రెండు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**బీబీనగర్,మేజర్ న్యూస్:**వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.వృద్ధుల కోసం డేకేర్ సెంటర్ ప్రారంభోత్సవంను పురస్కరించుకొ జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వయోవృద్ధుల డేకేర్ సెంటర్ ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ గా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతు ప్రయాణం పేరిట వయోవృద్ధుల డికేర్ సెంటర్ ప్రారంభించడం వృద్ధులకు అవసరమైన కిచెన్,వైద్యుల కోసం ప్రత్యేక గది,విశాలమైన హాల్,క్యారమ్స్,టెన్నిస్, చెస్ వంటి ఆట పరికరాలు,ఒక చిన్న లైబ్రరీ, ఇతర ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో వున్నాయని,ఈ అవకాశం వృద్ధులు ఉపయోగించుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.డే కేర్ సెం టర్ ప్రారంభించడం చాలా సంతోషంగా వుందని ఈ డేకేర్ సెంటర్లో దాదాపు 50 మంది వృద్ధులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉంటాయని,ఇందులో భాగంగా,వారికి అనువైన కిచెన్, వైద్యుల కోసం ప్రత్యేక గది, విశాలమైన హాల్, క్యారమ్స్,టెన్నిస్, చెస్ వంటి ఆట పరికరాలు, ఒక చిన్న లైబ్రరీ, ఇతర ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథలయ చైర్మన్ అవేజ్ చిస్తి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, వార్డు సభ్యులు,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి బాలాజీ, వైస్ చైర్మన్ సద్ది వెంకట రెడ్డి , డివిజన్ చైర్మన్ , వయోవృద్ధుల సంక్షేమ భవనం ప్రెసిడెంట్ సత్యనారాయణ ,లింగా రెడ్డి ,ఆగమయ్య మనోహర్, మ అల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నుండి అంజయ్య ,జిల్లా సంక్షేమ అధికారి పాల్గొన్నారు.

## గుట్ట పురపాలక సంఘం తుది ఫోటో ఆధారిత ఓటర్ జాబితా విడుదల




**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఎం. లింగస్వామి గారు యాదగిరిగుట్ట పురపాలక సంఘం పరిధిలోని 12 వార్డులలో ఓటర్ ల యొక్క ఫోటో ఆధారిత తుది ఓటర్ జాబితాను సోమవారం రోజు మున్సిపల్ కార్యాలయం నందు విడుదల చేశారు. ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురణ అనంతరం ప్రజల నుండి, రాజకీయ నాయకుల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, వార్డు ఆఫీసర్ లచే పరిష్కరింపజేసి సవరణలు చేసి తుది ఫోటో ఆధారిత ఓటర్ జాబితాను విడుదల చేసినారు. ఇట్టి జాబితాను మున్సిపల్ కార్యాలయము,ఆర్డిఓ ఆఫీసు, తాసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంచడం అయినది.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్, వార్డుఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

## ఊరు వెళ్తున్నారా!! సోషల్ మీడియాలో పెట్టకండి : ఎస్సై ప్రవీణ్ కుమార్



**మునగాల, మేజర్ న్యూస్:** సంక్రాంతికి ఊరు వెళ్లేవారు తమ పర్యటన వివరాలను సోషల్ మీడియాలో స్టేటస్ లుగా పెట్టవద్దని ఎస్సై ప్రవీణ్ కుమార్ మునగాల మండల ప్రజలకు సోమవారం ఒక ప్రకటనలోసూచించారు. తాళం వేసి ఉన్న ఇళ్లను దొంగలు లక్ష్యంగా చేసుకొని ప్రమాదం ఉందని మండల ప్రజలకు సూచించారు. ఇంట్లో నగలు, నగదు ఉంచకుండా వెంట తీసుకు వెళ్లాలని, బ్యాంకులో భద్రపరుచుకోవాలని మండల ప్రజలకు సూచించారు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మున్సిపల్ తుది ఓటరు జాబితా విడుదల

**మోత్కూర్,మేజర్ న్యూస్:** రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఫోటోతో కూడిన ఓటర్ల జాబితాను విడుదల చేసినట్లు మున్సిపల్ కమీషనర్ కె సతీష్ కుమార్ తెలిపారు.12 వార్డుల వారిగా జాబితాను ప్రచురించినట్లు, మున్సిపల్ పరిధిలోని 12 వార్డులకు గాను 14,383 ఓటర్లు ఉన్నారని, ఇందులో 7106 పురుషులు కాగా, 7277 మహిళలు ఉన్నారని తెలిపారు.

## యూత్ సభ్యులకు టీషర్టుల అందజేత



**పాలకీడు, మేజర్ న్యూస్:** పాలకీడు మండల కేంద్రంలో పాలకీడు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా కబడ్డీ పోటీలు, వాలీబాల్ పోటీలు, మహిళలకు ఉత్సాహంగా ముగ్గుల పోటీలు, నిర్వహించడం జరుగుతుంది దాని సందర్భంగా పాలకీడు మాజీ సర్పంచ్ కొండా శ్రీను మల్లమ్మ ఆధ్వర్యంలో పాలకుడు యూత్ సభ్యులకు టి షర్టు దాతగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కొండ శ్రీను మాట్లాడుతూ క్రీడలు ఆనంద ఉత్సాహం ఇస్తాయి కానీ కబడ్డీ ఆడే టైంలో ఎవరు గొప్పతపాలతో ఆడకుండా స్నేహబంధంతో ఆడాలని అదేవిధంగా వాలీబాల్ కూడా మంచిగా ఆడి పాలకీడికి మంచి పేరు తేవాలని వెక్కనించారు.

## చైనా మాంజా అమ్మకాలపై పోలీస్ ఉక్కుపాదం

**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** జిల్లాలో చైనా మాంజా అమ్మకాలు పూర్తిగా నిషేధించడం జరిగిందని .వీటిపై జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా నిఘా ఉంచి, ఉక్కుపాదం మోపుతుందని .సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆకస్మిక తనిఖీలు, నిర్వహిం చామని, అక్రమంగా చైనా మాంజా అమ్ముతున్న ఆరుగురు వ్యక్తులపై ఆరు కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. పిల్లలు ఆడుకునే గాలిపటం కు, సీసపు దారంతో కూడిన చైనా మాంజాను ఉపయోగించడం వల్ల ప్రయాణ సమయంలోవ్యక్తుల మెడకు, పక్షులకు తగిలి ప్రాణాపాయ స్థితి ఏర్పడు తుందని తెలిపారు.. ప్రజల ప్రాణాలకు హాని కలిగించే ఇలాంటి వస్తువులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీహెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా స్థానిక పోలీసులు, టాస్కోఫోర్స్ సిబ్బంది ,ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎవరైనా చైనా మాంజా అమ్ముతూ పట్టుబడినట్లైతే, అలాంటి వారిపై సస్పెక్ట్ షీట్స్ నమోదు చేయడము, బైండోవర్ చేయడం లాంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరు కూడా చైనా మాంజా, అమ్మకూడదని, తల్లిదండ్రులు పిల్లలకు కొనివ్వకూడదని. కోరారు.

## సూర్య దిన పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరణ






**మునగాల, మేజర్ న్యూస్ :** సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఎస్సై ప్రవీణ్ కుమార్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్య దినపత్రిక నిష్పక్షపాతంగా వార్తలు రాస్తూ ప్రజల మన్నన పొందుతుందన్నారు. పత్రికలు ప్రజల మనోభావాలను, ఆకాంక్షలను ,ఆశయాలను ,ప్రభుత్వానికి తెలియజేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా ఉన్న పత్రికలను ప్రతి ఒక్కరు గౌరవించాల న్నారు. ఈ కార్యక్రమములో సూర్య దిన పత్రిక మండల రిపోర్టర్ బంగారపు శ్రీనివాస్, శెట్టి గిరి, బెజవాడ గోవర్ధన్, మాధవ్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకోసం అరైవ్ - అలైవ్ కార్యక్రమం



**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** రోడ్డు భద్రత ప్రమాదాల నివారణకై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం, రోడ్డు ప్రమాదాల నిర్మూలన ,రోడ్డు భద్రత పట్ల ప్రజలకు మరింతగా చేరువై ,అవగాహన కల్పించడానికి రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి ప్రారంభించిన అరైవ్ - ఎలైవ్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి రోడ్డు భద్రత పట్ల ప్రజలను మరింతగా చైతన్య పరుస్తామని, జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. దీనికోసం జిల్లా వ్యాప్తంగా ప్రజలను, విద్యార్థులను పౌరులను, అవగాహన కార్యక్రమాల్లో భాగం చేస్తున్నామని రోడ్డు భద్రత, రోడ్డు నియమ నిబంధనలు, ప్రమాదాల నిర్మూలనకై ,తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని.అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి , డిసిఆర్బి డిఎస్పి రవి లతో కలిసి ఆరైవ్ - ఎలైవ్ అవగాహన కరపత్రాన్ని ఎస్పీ ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి రోడ్డు అరైవ్ - ఎలైవ్ కార్యక్రమం ఉద్దేశాన్ని, లక్ష్యాన్ని గురించి వివరించారు. రోడ్డు భద్రత అవగాహన ,కార్యక్రమాల నిర్వహణ దీని ఉద్దేశ్యం. ప్రతి కాలనీకి, ప్రతి గల్లీకి, ప్రతి గ్రామానికి, ప్రతి విద్యార్థికి, ప్రతి పౌరునికి చేరాలని. ప్రజలు ప్రతి ఒక్కరు దీనిలో పాల్గొని అవగాహన కలిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని సూచించారు. సూర్యాపేట, కోదాడ మున్సిపాలిటీ కేంద్రాల్లో వార్డుల వారిగా రోడ్డు భద్రతా కమిటీలు, మండల పరిధిలో గ్రామాల వారిగా రోడ్డు భద్రత కమిటీలు, ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరి ప్రాణం పోవద్దు అనేది పోలీస్ శాఖ ముఖ్య ప్రణాళికని తెలిపారు. రోడ్డు భద్రతా మసోత్సవాల్లో భాగంగా రాష్ట్ర డిజిపి శ్రీ.శివధర్ రెడ్డి ఐపిఎస్ ఆధ్వర్యంలో అరైవ్ - ఎలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారుఅన్నారు. ఈకార్యక్రమంలో ప్రజలుపాల్గొనాలని కోరారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన ,క్షతగాత్రులను త్వరితగతిన ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారిని రహదారి హీరోగా "గుర్తించడం జరుగుతుందని. నగదు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డి సి ఆర్ బి ,డి ఎస్ పి రవి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఐటికోర్ఆర్ఎస్ఐ రాజశేఖర్ ఉన్నారు.

# నేటి యువతరానికి వివేకానందుని జీవితం స్ఫూర్తిదాయకం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** నేటి యువతరానికి స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకామని సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు.. స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా మండలంలోని పీపల్ పహాడ్ గ్రామంలో గల వివేకానందుని విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే శక్తి యువతకే ఉందని అన్నారు. సమా జ హితం పట్ల యువ కుల్లో స్ఫూర్తి నింపేలా ఆయన అనేక కార్యక్రమాలు చేపట్టి యువతకు దిక్సూ చిగా ఉన్నట్లు తెలిపారు.దేశ భవిష్యత్తు పునరి ్నర్మా ణంలో యువతభాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్అధ్యక్షులు చినుకని యువరాజు,యాదయ్య, కృష్ణ, ధనరాజ్, శ్రీశైలం, మల్లేష్, వెంకటేష్,శంకర్ వినోద్, మాధవిఅశోక్, మణి, నిరంజన్ పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యం..



మునగాల, మేజర్ న్యూస్: మండలం పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో సోమవారం వీధిలైట్లు.డ్రైనేజ్ కాలువలు.గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ .చెత్త తొలగించడం, జిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి జెట్టి. అనిత,గ్రామ సర్పంచ్ బొల్లం యమునా .లింగరాజు.వార్డు నెంబర్లు. గ్రామంలో పారిశుధ్య పనుల్లో పాల్గొనివారు మాట్లాడుతూ గ్రామం శుభ్రంగా ఉండడంలో అందరి బాధ్యత అని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందితో డ్రైనేజ్ కాలువ లో ఉన్న చెత్తను, రోడ్డు ఇరుపక్కల ఉన్న కంప చెట్లను తొలగించారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలో స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివివేకానంద విగ్రహానికి గుండా రమేష్ పూలమాలలను వేయగా కుక్కడపు రామ్మోహన్ రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.సీఐ చరమందరాజు, విగ్రహ ప్రతిష్ట కమిటీ అధ్యక్షులు పశ్య శ్రీనివాస్ రెడ్డి యువతను ఉద్దేశించి ప్రసంగించారు.స్వామి వివేకానంద ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకాలని, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. చదువుతో పాటు విలువలపై దృష్టి సారించి దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యువకులు స్వామి వివేకానంద లాంటి వారి జీవిత చరిత్రలను తెలుసుకొని వాటికనుగుణంగా జీవించాలని అన్నారు.కార్యక్రమంలో తన్నీరు మల్లికార్జునరావు,అంకతి అప్పయ్య, పి ఎస్ టి లక్ష్మారెడ్డి, ఎల్లావుల రాములు, కొండ హరీష్ గౌడ్, జక్కుల వెంకటేశ్వర్లు, దొంగరి వెంకటేశ్వర్లు,గూడెపు శ్రీనివాస్, పాలకూరి బాబు,మాశెట్టి అనంత రాములు,విశ్వకాంత్, ములకలపల్లి సీతయ్య,యువజన సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు




**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని డీవైఎఫ్ఐ, ఐద్వా ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులుపతాని. శ్రీనుఆధ్వర్యం లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని సృజనాత్మకతతో అందమైన ముగ్గులు వేయడం జరిగింది ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి,మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన మాట్లాడుతూ మహిళల లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడంలో ముగ్గుల పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహణకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రథమ బహుమతి బొమ్మకంటి ఐశ్వర్య,ద్వితీయ బహుమతి అండెం మౌనిక, తృతీయ బహుమతి ఎల్లుట్ల యామిని గెలుపొందారు.ఈ ముగ్గుల పోటీకి సహకరించిన దాతలు ప్రథమ బహుమతి స్థానిక సర్పంచ్ అండెం రేణుక యాదయ్య,ద్వితీయ బహుమతి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపతి ఊషయ్య,ప్రత్యేక బహుమతుల పీపుల్స్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, మణికంఠ మెడికల్,జనరల్ స్టోర్స్ తరుపున అందజేసి డా.లక్ష్మయ్య పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో వివేకానంద జయంతి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డ్ లోని భారతీయజనతా పార్టీ కార్యాలయంలో సోమవారం స్వామి వివేకానంద జయంతి ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ133 ఏళ్ల క్రితంచికాగో నగరంలో విశ్వ మత సమ్మేళనంలో ఒక సింహం గర్జించడంతో సింహనాదం విని యావత్ ప్రపంచం ఉలిక్కి పడిందన్నారు.అన్ని మతాల సారం హిందూ ధర్మంలోనే ఉన్నదని,చెట్టులో పుట్టలో ప్రతి జీవిలో దైవాన్నిచూడాలనే వేదాంతసారాన్నివిశ్వమానవాళికి తెలియజేసి హిందూ ధర్మం యొక్క విశిష్టతను ప్రపంచానికీ తెలియజేసిన వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బంటు సైదులు కన్మంత రెడ్డి అశోక్ రెడ్డి చలమల సీతారాం రెడ్డి కంచుకోముల వేణు మిర్యాలగూడ వన్ టౌన్ అధ్యక్షులు బంటుగిరి.. బిజెపి వన్ టౌన్ ప్రధాన కార్యదర్శులు కొంగర వెంకట రమణ మూల రాజిరెడ్డి దాసరాజు వేణు వెంకటేశ్వర్లు బీజేవైఎం నాయకులు మేడి నవీన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు

**బీబీనగర్,మేజర్ న్యూస్:** యువజన స్ఫూర్తి ప్రదాత యువతకు ఆదర్శప్రాయుడు స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలను కొండమడుగు గ్రామంలో యువజన సంఘాల జిల్లా నాయకులు గాండ్ల రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్,మాజీ ఉప సర్పంచ్ రంగ కృష్ణవేణి గోపాల్ గౌడ్, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పెంటబోయిన భానుశ్రీ వేణు, కడిగాళ్ల బాబు, అరుముళ్ల లావణ్య శ్రీకాంత్, కనకబోయిన కిషోర్, వాకిటి అనిత హరికృష్ణ రెడ్డి, మంద భాస్కర్, బొడ్డు రజిత భాస్కర్, కడెం వెంకటేష్, కడెం సంపూర్ణ కిరణ్, కడెం అశోక్, మాజీ వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్, బిఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్,టివిహెచ్ఎస్ఎస్ కనకబోయిన నాగరాజు ముదిరాజ్, ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షులు దేశం విజయ్,తదితరులు పాల్గొన్నారు.



# పదేళ్లు గడిచినా ముందుకు సాగని అంబేద్కర్ భవన్



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** ప్రభుత్వాలు నాయకులు పదేపదే చెబుతున్న దళితుల అభివృద్ధి సంక్షేమంకాగితాలకు మాత్రమే పరిమితమైందని ఆచరణలో ఇక్కడకనిపించడం లేదని అందుకు ఉదాహరణ పదేళ్లు గడిచిన ముందుకు సాగని మాడ్గులపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ అని బహుజన రాష్ట్ర సమితి జిల్లా ఇంచార్జి పుల్లెంల సతీష్ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో సంపూర్తిగా ఉన్న అంబేద్కర్ భవన్ ను తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి నాయకులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా జిల్లా ఇంచార్జి పుల్లెంల సతీష్మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హయాం లో ఆనాటి జిల్లా మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి సహకారంతో మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ పనులకు అప్పటి స్థానిక శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది అన్నారు. పనులు ప్రారంభించి పిల్లర్స్ బుట్టలు ఏర్పాటు చేసి బేస్ మెంట్ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు ఏళ్లు గడిచినప్పటికీ ఇప్పటి వరకు అంబేద్కర్ భవన్ ను పట్టించుకొనే నాయకుడు లేదని ఆయన ఆరోపించారు. అంబేద్కర్ భవన్ నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని పనుమార్లు పత్రికల సహకారంతో అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. స్థానిక శాసనసభ్యులు రోడ్లు భవనాలు సినిమా టోగ్రఫీ శాఖల మంత్రిగా ఉన్నప్పటికీ మండల కేంద్రంలోనిఅంబేద్కర్ భవన్ పనులు పూర్తికాక పోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తక్షణమే స్పందించి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ పనులను తక్షణమే ప్రారంభించి సకాలంలో పూర్తి చేయాలని పుల్లెంల సతీష్ డిమాండ్ చేశారు. లేనిపక్షం లో రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో దళితులం దరూ ఏకమైమాడ్గులపల్లినాయకులకు తగిన బుద్ధి చెప్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోదళిత బహుజన సమితి నాయకులు అరుణ్ చిట్టిబాబు లక్కీ ఉదయ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**బీబీనగర్,మేజర్ న్యూస్:** పట్టణ కేంద్రంలోని సంజీవయ్య కాలనీకి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది పొట్ట నర్సింహ ఇటీవల బ్రెయిన్ స్టోక్ తో మరణించారు. మృతుని కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశం తో టీమ్ పి ఎన్ కే 25000 వేల రూపాయలు, కాలనీ వాసులు 15,600 రూపాయల ఆర్థిక సహాయం పొట్ట నవీన్ కుమార్ చేతుల మీద గా మృతుని కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పొట్ట వెంకటేశ్వర్లు, పొట్ట మహేష్, మంచాల లింగస్వామి,పొట్ట భాస్కర్,గోసుకొండ మహేష్ ,శ్రీనివాస్, అశోక్ ,రాజు, వెంకట్, రాజు, కృష్ణ, ప్రేమ్, టిల్లు, లింగం, వినయ్, శివ, నాని, శ్రీకాంత్, చిన్ను,బాలయ్య పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలి



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని బాలాజీ నగర్లో నిర్మాణం పూర్తై రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాల లేమితో లబ్ధిదారులకు అందకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే నివాసయోగ్యంగా మార్చి అప్పగించాలంటూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కోదాడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నాలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని లబ్ధిదారులతో కలిసి ఆర్డీవో సూర్యనారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్లో రెండు విడతలుగా 560 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి, 2023లోనే అధికారుల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక, పంపిణీ ప్రక్రియ పూర్తి చేసిందన్నారు. అయితే ఎన్నికల అనంతరం మౌలిక సదుపాయాల కల్పనను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల లబ్ధిదారులు ఇప్పటికీ అద్దె ఇళ్లలోనే నరకప్రాయమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం అద్దె ఇళ్లలో నివసిస్తున్న అతి పేద కుటుంబాలు అనారోగ్యం, వృద్ధాప్యం కారణంగా మరణించిన సందర్భాల్లో ను ఇళ్ల యజమానులు మృతదేహాలను ఉంచేందుకు అనుమతించని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వందల కోట్లతో కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటున్న ఉత్తమ్ పద్మావతి దశీపతులు కనీసం పేద ప్రజల కోసం 50 లక్షల నిధులు కేటాయించలేకపోతున్నారా అని ప్రశ్నించారు.వెంటనే బాలాజీ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేసి, ఇళ్లను నివాసయోగ్యంగా మార్చి లబ్ధిదారులకు అప్పగించకపోతే, బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే నయీమ్, అలవాల వెంకట్, చలిగంటి వెంకట్, పలువురు నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల భవనానికి సొంత స్థలం బహుకరణ



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండల కేంద్రంలో మహిళా సంఘాల భవన నిర్మాణానికి స్థల సమస్య ఏర్పడిన నేపథ్యంలో, గుర్రంపోడ్ ఉపసర్పంచ్ మేకల కోటిరెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. మండల కేంద్రంలో మహిళా సమాఖ్య భవనానికి సరైన స్థలం లేకపోవడంతో, కోటిరెడ్డి తన సొంత భూమిని విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ స్థలాన్ని సోమవారం ఏపిఎం యేసయ్య స్థానిక సర్పంచ్ జాల యాదయ్య, పంచాయతీ సెక్రటరీ నాగరాజు తో కలిసి పరిశీలించారు,మహిళా సంఘాల అభివృద్ధికి, వారి సమావేశాలు మరియు కార్యకలాపాలకు శాశ్వత భవనం ఉండాలనే లక్ష్యంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. సామాజిక ప్రయోజనం కోసం తన విలువైన భూమిని కేటాయించినందుకు గాను మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు ఆయనను అభినందిస్తున్నారు. ఈ భవన నిర్మాణం పూర్తయితే మండలంలోని అనేక స్వయం సహాయక సంఘాలకు ఎంతగానో ఉపయోగపడనుంది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మురళిచారి అమీర్ ఇద్దయ్య మౌలానా ఖాదర్ శివ సైదుమియ్య లింగయ్య కొండలు కారోబార్ ముడుసు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి బీమా చెక్కు అందజేత



**హుజూర్ నగర్ టౌన్,మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన మన్నెం వనజా రాణి ఎస్బిఐ బ్యాంకులో బ్యాంకు ఖాతా కలిగి ఉండటంతో పాటు ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం కింద రూ. 420లు భీమ పొందడం జరిగింది. ఇటీవల ఆమె మరణించడం జరిగింది. సోమవారం ఎస్బిఐ బ్యాంకు నుండి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద మంజూరైన రెండు లక్షల రూపాయల బీమా నగదును స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ హర్ జ్యోత్ కౌర్, ఫీల్డ్ ఆఫీసర్ వినోద్ కుమార్ బాధిత కుటుంబానికి చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం సామాన్య ప్రజలకు కార్మిక వర్గాల వారికి దిగువ మధ్యతరగతి వారికి ఉపయోగపడుతుందని ఇలాంటి పథకాలను బ్యాంకు వారు ప్రజల్లోకి తీసుకువెళ్లి అందరికీ తెలియజేసి పథకాలను ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలని కోరారు.మృతి చెందిన వనజారాణి పొదుపు సంఘంలో సభ్యురాలు కావడంతో మెప్మా అధికారులు వనజారాణి మరణాంతరం బీమా సొమ్ము వారి కుటుంబ సభ్యులకు అదేవిధంగా సహకరించాలని వారికి బ్యాంకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంక్ సిబ్బంది వరకాల రాము, వెంకీ, మెప్మా పర్సన్స్ సీవో సాయి కృష్ణ, సిఎల్ఆర్పి రాజేశ్వరి,కనకదుర్గ లక్ష్మీ,నాగమణి,సుజాత,పాపయ్య పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం



**బీబీనగర్,మేజర్ న్యూస్:** బీబీనగర్ పట్టణంలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పించి వారి సమస్యను పరిష్కరించడమే తమ లక్ష్యమని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు కాలనీ లోని ప్రధాన రహదారి పక్కన ఏర్పడిన నీటి పైప్‌లైన్ లీకేజీని గమనించిన వెంటనే మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుర్రి సుదర్శన్ కాలనీవాసులు చింతపట్ల శుక్లాం చారి,పొట్ట శరత్ వాటర్ వర్క్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కూరాకుల చిన్న రమ్మయ్య స్వగృహం నందు ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిర్యాలగూడ నియోజకవర్గంఅడవిదేవులపల్లి మండలం కు చెందిన అన్నపు వెంకటేశ్వర్లు కి ఇటీవల ఆరోగ్యం భలేక హాస్పిటల్ లో సర్జరీ కాగా కూరాకుల చిన్న రమ్మయ్య చొరవతో ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ శంకర్ ద్వారావచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కునిలబ్ధిదారునికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యం



**పెన్‌పహాడ్, మేజర్ న్యూస్:** గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమము (రావే) లు భాగంగా లైలా అకాడమీ చెందిన బిఎస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ( పి ఆర్ ఏ) కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి కెవికె శాస్త్రవేత్త డి అదర్స్ తెలిపారు. పెన్ పహాడ్ మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామము లో రైతు వేదికలో నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమం లో వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలిసి ధూపహాడ్ సర్పంచ్ నన్నెపంగ కమలమ్మ సైదులు పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం, వెన్ డయాగ్రమ్, పే చార్ట్, చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామపటం ద్వారా చిత్రీకరించి మరియు గ్రామంలోని రైతుల వర్గీకరణ. జనాభా భౌగోళ ప్రాంతం. నీటి వనరులు. వ్యవసాయ దిగుబడులు. నివారణకు ఆచరిస్తున్న యాజమాన్య పద్ధతులు మొదలగు విధానాల అంశాలపై. పే చార్టులో చిత్రీకరించి రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి. పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయని తెలుపుతూ పంట మార్పిడి విధానం విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు. రైతులు ఒకే పంట కాకుండా సమగ్ర వ్యవసాయం చేస్తూ సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డి అదర్స్, పి అక్షిత్ సాయి, కిరణ్, కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో శిక్షణ పొందుతున్న సికింద్రాబాద్ ఆల్వాల్ లైలా వ్యవసాయ విద్యాసంస్థకు చెందిన విద్యార్థినిలు సాత్విక, వంశిక, రుత్విక, నవ్య, అశ్విని, ఫరీనా, సోదరులు రైతు సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

## యువతను ప్రోత్సహిస్తున్న యువ సర్పంచ్



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామ సర్పంచ్ కునూరు సాయికుమార్ గౌడ్ సంక్రాంతి సంబరాలలో భాగంగా యువతను మహిళలను సంక్రాంతి క్రీడలకు తన వంతు ఉత్సాహం అందిస్తూ యువతకు ఉత్తేజాన్ని అందిస్తున్నారు, మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు యువతకు క్రికెట్ టోర్నమెంట్ తన సొంత నిధులతో నిర్వహిస్తున్నారు, గ్రామంలో యువతకి క్రీడలకు గ్రౌండ్ క్లీనింగ్ సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడలలోకూడా నైపుణ్యతసాధించాలని గ్రామ యువత పలువురికి ఆదర్శప్రాయంగా ఉండాలని ఈ సందర్భంగా అన్నారు.

## జనసేన పార్టీ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రధాన కార్యదర్శి రామ్ తాల్లూరి రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ సతీష్ రెడ్డి సూచనల మేరకు సోమవారం స్థానిక కనకదుర్గ ఫంక్షన్ హల్ లో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. 26వ వార్డ్ అధ్యక్షులు తోట మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం లో జనసేన పార్టీ నాయకులు గాజనబోయిన సైదులు యాదవ్, షేక్ హాసన్ మియాలు మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల లో హుజుర్నగర్ లో ని అన్ని వార్డ్ లలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని, పవన్ కళ్యాణ్ ఆశయాలను జనసేన పార్టీ సిద్ధాంతలను గడప గడప కు తీసుకు వెళ్లాలని, ఎన్నికల లో విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఇందుకు కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలిని తెలిపారు. కార్యక్రమం లో అన్ని వార్డ్ ల అధ్యక్షులు శీలం నాగరాజు, తోట ఆకాష్, గుంగంటి నాగరాజు, రెంటాల పవన్, బండారు మహేష్,లచ్చిమళ్ళ రమేష్, లచ్చిమళ్ళ రాజేష్,దూలిపాలా ఉదయ్, సాధనల నాగరాజు,ఖమ్మం సైదులు, మీసాల ప్రవీణ్, ములకలపల్లి హరి, అత్మూరి సుధాకర్, అల్లవుద్దిన్, పాశం రాంబాబు, భీమిశెట్టి రవి,కుమార్, భాస్కర్, గౌనెలా యస్వంత్, వనమా అదిత్య, కొట్టు రాజేష్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**చిట్యాల,మేజర్ న్యూస్:** భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను సోమవారం సంగం అధ్యక్షులు జెల్లా మనోహర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిట్యాల మండల కేంద్రంలో పద్మశాలి దాతల సహకారంతో 600 గజాల స్థలం కొనుగోలు చేయడం జరిగిందని త్వరలో ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నామని ప్రజా ప్రతినిధుల సహకారంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తామని, సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వివిధ పోటీ పరీక్షలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నామని భవిష్యత్తులో పట్టణంలోనిపద్మశాలీల సంక్షేమానికి సంఘం తరఫున కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం,కోశాధికారి కుకుడాల గోవర్ధన్, గౌరవ సలహాదారులు జెల్లా సత్తయ్య, మూడ వేణు, కార్యవర్గ సభ్యులు తడక మురళీధర్,వనం అంజయ్య,గంజి అంజయ్య ,వలకీర్తి రమేష్ , గంజి కృష్ణయ్య, గంజి గోవర్ధన్, కస్తూరి కృష్ణమోహన్, గుర్రం బిక్షపతి ,రాపోలు లక్ష్మయ్య, గంజి యాదగిరి, భోగ యాదగిరి, గండూరి రమేష్, తాటి సాయి వర్ధన్, అప్పం శ్రీను , పున్న నగేష్ ,వలకీర్తి నరేష్, పున్న గణేష్ , సంగిశెట్టి నరసింహ, శ్రీ తులసి దాస్ , ఎం. హరికృష్ణ, దామోదర్, వనం దశరథ, సూరేపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

## దొంగతనాల నివారణ కోసం పోలీసుల వినూత్న కార్యక్రమం



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**దపట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో హుజూర్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో అటోకు మైక్ అమర్చి పండుగల సందర్భంగా దొంగతనాల నివారణ,రోడ్డు ప్రమాదాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వినూత్న కార్యక్రమం చేపట్టినట్లు ఎస్ఐ మోహన్ బాబు సోమవారం తెలిపారు. సంక్రాంతి పండుగా సందర్భంగా ఇండ్లకు తాళం పెట్టి ఎక్కువరోజులు సొంత ఊర్లు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఆటో పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాం అన్నారు. పండుగకు ఊరు వెళ్లే వారు విలువైన బంగారం, వెండి, నగదు లాంటి వాటిని ఇంట్లో ఉంచకూడదని బ్యాంకు లాఖరులో దాచుకోవడం మంచిది అని చెప్పారు. ఊరు వెళ్లే ముందు పక్క ఇంటి వారికి సమాచారం ఇవ్వాలని అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలియ జేయాలని సూచించారు, ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనబడితే వెంటనే దయల్ 100 కు సమాచారం ఇవ్వాలి, పతంగులు ఎగరవేసేవారు చైనీస్ మాంజాను వాడకూడదని తెలియజేశారు, చైనా మాంజా విక్రయించిన, వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని మద్యం మత్తులో వాహనాలు నదపవద్దు, అతివేగంగా వాహనాలు నదపవద్దు అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దు అని సూచించారు. పండుగను సురక్షితంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూసుకోవాలని ప్రజలకు తెలిపారు , ప్రజల రక్షణే పోలీసు ధ్యేయమని ప్రజలకు తెలిపారు

## ఉత్సాహంగా అండర్ 19 కబడ్డీ పోటీలు



**గరిడేపల్లి మేజర్ న్యూస్:** సర్వారం గ్రామం లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ -19 కబడ్డీ పోటీలు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నరసింహ రావు ప్రారంభించారు. ఈసందఅబశ్రీశ్రీర్భంగా మాట్లాడుతా ఇటు వంటి క్రీడలు నిర్వహించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అంబేద్కర్ యువ జన సంఘం వారిని అభినందించారు సర్వారం క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయి లో రానిచ్చి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీస్కొని రావాలి అన్నారు క్రీడాకారులు జిల్లా అసోసియేషన్ తరుపున ఎల్లపుడు సాయ సహకారాలు ఉంటాయి అనిఅన్నారు.కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చింతకా యల వినోద నాగేశ్వర్ రావు నాగిరెడ్డి,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విధిగా మొక్కలు నాటాలి



**నిడమనూరు, మేజర్ న్యూస్:** స్వామి వివేకానంద 163వ జయంతి పురస్కరించుకొని నిడమనూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో జంగాల కృష్ణయ్య సోమవారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవకోటి ప్రాణు లకు కావాల్సిన ప్రాణవాయువు చెట్లు మాత్రమే ఇస్తాయని అందుకోసం సమా జం లోని ప్రతిపౌరుడు విధిగా మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలను ప్రతి పౌరుడు కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి పౌరుడు ఉద్యమంలా తీసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉప్పుల సురేష్ పర్యావరణ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు బొజ్జ రవిని ఎమ్మార్వో కృష్ణయ్య, ఎస్ ఐ సురేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హిమబిందు, నిడమనూరు వార్డు సభ్యులు బత్తుల కోటి ప్రసాద్, ఎడవెల్లి నరేందర్, యాదగిరి పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ



గుర్రంపోడ్, మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం రోజున చామ్లేడ్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గుండెబోయిన శారద కిరణ్ కుమార్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వావలంబనకు ప్రాధాన్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండబోయిన శారద కిరణ్ కుమార్ మరియు ఉప సర్పంచ్ గుండెబోయిన చిన్న పెద్దలు, వార్డ్ మెంబర్లు మోపురి శివ, పగిడిమర్రి మహేష్, సిలువేరు లింగమ్మ, కాంగ్రెస్ కార్యకర్తలు గాదెపాక ఏడుకొండలు బచ్చనబోయిన అజయ్ గుండెబోయిన వెంకన్న పొగాకు నారాయణ కొంక ఈశ్వరయ్య ఆవుల యేసు జక్కలి లక్ష్మయ్య, గ్రామ ప్రజలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

# యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ః** భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మికతను ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కొనియడారు.సూర్యాపేట పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో వివేకానంద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని వివేకానందుని చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ"లేవండి, మేల్కొనండి, గమ్యంచేరేవరకు విశ్రమించకండి" అన్న వివేకానందుని పిలుపు నేటి తరం యువతకు దిక్సూచి అని కొనియాడారు. విదేశాల్లో సైతం భారత దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన ఆయన ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.తక్కువ వయస్సు లోనే ఎక్కువ విజయాలు సాధించి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన స్వామి వివేకానంద ఆలోచనలకు అనుగుణంగా వారు చూపిన మార్గాలలో నడుస్తూ యువత చదువు, క్రీడలు, ఐ టి, సైన్స్ ౘ టెక్నాలజీ, ఏ ఐ లాంటి ఆసక్తి ఉన్న రంగాలలో వినూత్నంగా ఆలోచించి దృఢ సంకల్పం తో ముందుకు వెళ్తు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.నీది, నాది అని కాకుండా సమాజం గురించి అలోచించి సమస్యలను పరిష్కరించే ప్రతి ఒక్కరు స్వామి వివేకానంద స్పూర్తి గా తీసుకున్న వారందరుయువతే అని అన్నారు.భారత దేశం ప్రపంచంలో అత్యధిక జనాభా కల్గిన దేశం అని, ఆర్థిక వ్యవస్థ లో 4వ స్థానంకు చేరుకుందని నైపుణ్యాలను పెంపొదించుకుంటూ సామర్థ్యలను పెంచుకొని, మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తే సమాజంలో గుర్తింపు దక్కటంతో పాటు మన ఊరు, మండలం, జిల్లా, రాష్ట్రము, దేశం లను అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు.జిల్లా ఎస్పి కే నరసింహ మాట్లాడుతూ స్వామి వివేకానంద జన్మ దినోత్సవంను జాతీయ యువ



జన దినోత్సవ గా జరపటం సంతోషమని, అతి చిన్న వయసులోనే భారతదేశ ఔనత్యాన్ని విదేశాలకు తెలియజేసిన మహెూన్నతమైన వ్యక్తి అని, భారతదేశంలో 60 శాతం నికి పైగా యువతే ఉన్నారని,యువత భారతదేశానికి గొప్ప వనరులు అని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దితే భారతదేశం ప్రపంచ దేశాల్లో మొదటి స్థానానికి చేరుకుంటుందని అన్నారు.యువత మత్తు కోసం మాదకద్రవ్యాల వైపు ,ఈజీ మనీ కోసం సైబర్ క్రైమ్ వైపు వెళ్లకుండా యువత స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, నేర రహిత సూర్యాపేట గా తీర్చిదిద్దేందుకు యువత అందరూ కలిసి రావాలని కోరారు. అనంతరం స్వామి వివేకానంద దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన,వ్యక్తిత్వం, క్విజ్ పోటీలలో ప్రతిభ చూపెట్టిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకట్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ హన్మంత రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య,మాజీ మన్సిపల్ చైర్మన్లు జుట్టుకొండ సత్యనారాయణ, అన్నపూర్ణ, వివేకానంద ఉత్సవ కమిటీ చైర్మన్ నాగార్జున, కార్యదర్శి ప్రభాకర్, సభ్యులు, యువత పాల్గొన్నారు.

## త్వరలోనే ఎమ్మెల్యే రాజన్నకు మంత్రి పదవి



**మునుగోడు,మేజర్ న్యూస్ః** త్వరలోనే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాబోతుందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.సోమవారం మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మండలంలోని 90 మంది లబ్ధిదారు లకు మంజూరు అయిన రూ.2,4,52,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధిచెక్కులను పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మును గోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలకు ఇబ్బంది కలగకుండా క్యాంప్ కార్యాలయంలో సిఎమ్ఆర్ఎఫ్ దరఖాస్తుల కోసం ప్రత్యేక స్టాఫ్ ను నియమించడం జరిగిందన్నారు.ఓ వైపు అభివృద్ధి, మరో వైపు తమ మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సొంత ఖర్చులతో సామాజిక కార్యక్రమాలు చేస్తూ మునుగోడు నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఎంఎల్ఏ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. కరోనా కష్ట సమయంలో 7 కోట్ల రూపాయల నిత్యావసర సరుకుల పంపిణి చేసి నిరుపేదల ఆకలి తీర్చిన ఘనత రాజ్ గోపాల్ రెడ్డికే దక్కిందన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందు కున్న ప్రతి ఒక్కరు కూడా తమ చుట్టు ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ పై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,ఆయా గ్రామాల నూతన సర్పంచులు అద్దంకి రామలింగయ్య, బొల్లం రమేష్ యాదవ్,దాసరి గోవర్ధన్ యాదవ్, గోపగోని పాపయ్య, కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు,చీమల రాజు యాదవ్, మాలుగు శ్రీను, ఏర్పుల మోహన్ బాబు, జక్కలి రేవతి మహేశ్,వరికుప్పల భువనేశ్వరి విజయ్, పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,జీడిమడ్ల నిర్మల దశరథ,జీడీమడ్ల సైదులు, కదిరే లింగయ్య,ఉప సర్పంచ్ లు వెదిరే విజేందర్ రెడ్డి,చెరుకు సునీత సైదులు, ఉప్పునూతల వెంకటేశ్వర్లు,బొందురవి మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్ ,మాజీ సర్పంచులు జాల వెంకన్న, మాదగోని రాజేష్ గౌడ్ పాలకూరి యాదయ్య, జక్కలి శ్రీను, పంతంగి పద్మ స్వామి, నకిరేకాంటి యాదయ్య ముప్ప రవీందర్ రెడ్డి,మండల నాయకులు సోమగోని రమేష్,కుంభం సురేందర్ రెడ్డి, ఉప్పరి యాదగిరి, మునుకుంట్ల పరమెష్,దండు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి..



**నూతనకల్,మేజర్ న్యూస్ః** స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గొడిశాల రేణుక లింగన్న గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు.భారత జాతి చరిత్రను, ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకా నంద అని కొనియాడారు. యువతలో ఆత్మ విశ్వాసం, స్నేహభావం,ధైర్యం పెంపొందించుకోవడంలో స్వామి వివేకానంద బోధనలు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస రావు, మండల అభివృద్ధి అధికారి సునీత,ఎస్సై నాగరాజు,స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవి కుమార్, ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి, నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ మారగాని వెంకట్ గౌడ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాగం సుధీర్ రెడ్డి,సురేందర్ గౌడ్,మద్ది సంజీవరెడ్డి,భూతం సాగర్, లింగరాజు,రామ్ రెడ్డి,విటల్ రెడ్డి, బోల్క గణేష్,వీరు యాదవ్, భరత్ పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద జయంతి ఉత్సవాలు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు, ప్రపంచ యువజన దినోత్సవం కార్యక్రమాలు సూర్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కునూరు సాయి కుమార్ గౌడ్ పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారత దేశం గొప్పఖ్యాతిని చాటిన మహనీయుడు స్వామి వివేకానంద ఆయన మార్గంలో యువత పయనించాలన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు గ్రామ ఉప సర్పంచ్, బైకాని ఉమామహేష్ యాదవ్, సూర్య యువజన సంఘం నాయకులు కూనూరు మహేష్,, ఒకటవ వార్డు మెంబర్ గోగు ప్రమీల రమేష్ యాదవ్, నాలుగవ వార్డు మెంబర్ మేడి ఆంజనేయులు దేవి, ఐదవ వార్డ్ మెంబర్ నేరటి మానస సురేష్ యాదవ్, ఆరవ వార్డు మెంబర్, కడారి పావని పాపయ్య, తొమ్మిదవ వార్డ్ మెంబర్ వనం అండాలు యాదగిరి, పదవ వార్డ్ మెంబర్ భోగ సహదేవు విజయ పాల్గొన్నారు.

## వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకోవాలి..



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ః** వివేకానందుడి జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకుని సమసమాజ స్థాపనకు కృషిచేయాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో వివేకానంద జయంతి సందర్భంగా స్థానిక వ్యవసాయమార్కెట్ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానంద యువజనోత్సవాలను (జాతీయ యువజన దినోత్సవం) మొదటిసారిగా 1985 నుండి ప్రతి సంవత్సరం జనవరి 12న జరుపుకుంటున్నారు. స్వామి వివేకానంద జయంతిని యువతలో స్ఫూర్తిని నింపడానికి ఈ రోజును జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించారన్నారు. నేటి యువతలో వ్యక్తిగతంగా తమలో ఉన్న ప్రతిభను గుర్తించుకోలేక చెడుమార్గాల అన్వేషణలో కొట్టు మిట్టాడుతున్నారన్నారు.చెడు మార్గాల ద్వారా సమజానికి చేటుగా మారి అటు తల్లితండ్రులకు మానసిక క్షోభను మిగుల్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతి మనిషిలో మంచి, చెడులు ఉంటాయన్నారు. కుళ్ళిపోయిన ఆహారాన్ని ఏవిధంగా త్యజిస్తామో, అదేవిధంగా ప్రతి మనిషిలోని చెడు భావనలు విడనాడి మంచి మార్గంలో నడిచేందుకు కంకణబద్ధులు కావాలన్నారు. తద్వారా సమాజానికి, తల్లితండ్రులకు మంచిపేరు తెచ్చినవారవుతారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మార్కెట్ డైరెక్టర్ వుప్పల సత్యనారాయణ, అడ్తీ అసోసియేషన్ అధ్యక్షుడు తూడి విద్యా సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరు నాగరాజు, గడ్డం వెంకన్న, పందిరి మల్లేష్ గౌడ్, కనుకు వెంకన్న, ఆదిమల్ల కృష్ణ, ముత్యాల కిషన్, చాగంటి అయ్యన్న,మార్కెట్ కార్యాలయ సూపర్ వైజర్ ఖాసీం, పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి వేడుకలు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః** భారత దేశ యువత కు స్ఫూర్తి ప్రదాత, రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు, స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినో త్సవం) వేడుకలు గానుగబండ హనుమాన్ యూత్ మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి చిత్ర పటం కి నివాళులర్పించిన మిత్రులు, ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ స్వామి వారి ప్రసంగాలలో స్ఫూర్తి నిచ్చే వివిధ సూక్తులను జీవితంలో ఆదర్శంగా తీసుకుని పాటిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో పరమేష్, నిమ్మల శ్రీనివాసు, సత్యనారాయణ, కడారు శ్రీను, ఆకుల పుల్లయ్య నాయుడు, పాకాల నగేష్, పాల్గొన్నారు.

## సరిపడా యూరియా నిల్వలు



**మునగాల, మేజర్ న్యూస్:** మండలం కేంద్రంలోని ఎరువుల దుకాణాలను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకురాలు ప్రశాంతి సోమవారం తనిఖీ చేశారు. మండలంలో సోమవారం రోజు కీ 5063 బస్తాల యూరియా రైతులకు అందుబాటులో ఉన్నాయని అన్నారు, సహకార సంఘాలలో, ప్రైవేటు డీలర్ల దగ్గర రైతులు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన వరకు యూరియా కొనుగోలు చేయాలని, మార్క్ఫెడ్ నిల్వలు కూడా సమృద్ధిగా ఉన్నాయి అని అన్నారు. ఎలాంటి కొరత ఉండదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం .రమ్య తేజ, సహకార సంఘ కార్యదర్శి బసవయ్య, డీలర్లు చలసాని ప్రసాద్, యుగంధర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.